

# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680




సంపుటి : 3 | సంచిక : 362 | సెప్టెంబర్ 2 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





**మన దునియా:హైదరాబాద్, మేడ్చల్ జిల్లా సెప్టెంబర్ 01**

మేడ్చల్ జిల్లా పరిధి గ్రేటర్? హైదరాబాద్? లో అర్హతలు లేకుండానే వైద్య సేవలు అందిస్తున్న నకిలీ వైద్యుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కుత్బుల్లాపూర్ డివిజన్ ఎస్ఓటీ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దాడులు నిర్వహించగా మొత్తం ఐదుగురు నకిలీ వైద్యులు పట్టుబడ్డారు.

ఫేక్ డాక్టర్స్ మేడ్చల్ వైద్య అర్హతలు లేకుండానే చికిత్స

పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే ప్రజలకు చికిత్స అందిస్తూ, అక్రమంగా మందులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అనుమానాస్పదంగా వైద్య సేవలు నిర్వహిస్తున్న వ్యక్తులపై కొంతకాలంగా ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు పక్కా సమాచారంతో ఆయా ప్రాంతాల్లో దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో మేడ్చల్ ప్రాంతంలో ఇద్దరు నకిలీ వైద్యులు పట్టుబడగా, జగద్గిరిగుట్ట, పేట్‌బషీరాబాద్, సూరారం ప్రాంతాల్లో ఒక్కొక్కరు చొప్పున మరో ముగ్గురు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో మోత్కూరి సుధాకర్ చారి, రామగోని అంజయ్యగౌడ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నిందితులపై కేసు నమోదు..

అర్హతలు లేకుండానే వైద్యం చేయడం, రోగులకు చికిత్స అందించడం, మందులను అక్రమంగా విక్రయించడం వంటి కార్యకలాపాలకు

(మిగతా 2వ పేజీలో..)

## కేసీఆర్ కోసం మూడేళ్ళలో కోట్లరూపాయల ఖర్చు.. రాజీనామా డిమాండ్.. సీఎం రేవంత్ కొత్త రాజకీయం!

**మన దునియా,హైదరాబాద్: సెప్టెంబర్ 01**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యర్థి పార్టీని టార్గెట్ చేయటానికి కొత్త ప్లాన్ చేశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను టార్గెట్ చెయ్యాలని, నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన క్రమంలో ఆయన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎంను టార్గెట్ చేశారు.కేసీఆర్ ప్రజా సమస్యల కోసం పని చేయకపోతే ప్రతిపక్ష నేత ఎలా అవుతారని టార్గెట్ చేసిన రేవంత్ రెడ్డి కేసీఆర్ రిజైన్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ గత వెయ్యి రోజుల్లో ఏం చేశారు? సీఎం రేవంత్ విమర్శలు

తాజాగా అంబర్‌పేటలో మూసీ నదిపై రూ.52 కోట్లతో నిర్మించిన కొత్త వంతెనను ప్రారంభించారు. ఆ తర్వాత అక్కడే జరిగిన ప్రజా సభలో బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఒక

(మిగతా 2వ పేజీలో..)



## విజయ్ ఫర్ పీఎం.. టీవీకే-కాంగ్రెస్ మధ్య విభేదాలు ముదురుతున్నాయా..

**మన దునియా,తమిళనాడు:సెప్టెంబర్ 01**

తమిళగ వెట్రి కళగం అధినేత, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను 2029 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా ముందుకు తీసుకురావాలనే డిమాండ్ ఊపందుకుంటోంది. ఈ నినాదం కారణంగా టీవీకే, కాంగ్రెస్ మధ్య విభేదాలు మొదలైనట్టు వార్తలు వస్తున్నాయి. టీవీకే కార్యకర్తలు, నేతల నుంచి వినిపిస్తున్న 'విజయ్ ఫర్ పీఎం' నినాదంపై కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.2029 లోక్‌సభ ఎన్నికల్లో విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ముందుకు తీసుకురావాలని తమిళనాడులోని పలు




(మిగతా 2వ పేజీలో..)

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 01**

హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్(ఆ) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్

(మిగతా 2వ పేజీలో..)




## కవిత ఆరోపణలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

టీఆర్?ఎస్? వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తనపై చేసిన ఆరోపణలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. లింబాద్రి లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో బీఆర్?ఎస్? నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కవిత వ్యాఖ్యలపై స్పందించారు.

**కేసీఆర్? సైనికుడిని..**

రాష్ట్రంలో బీఆర్?ఎస్? ప్రభుత్వం అధికారం కోల్పోగానే తాను కాంగ్రెస్? నాయకులతో మంతనాలు జరిపానని పేర్కొనడం పూర్తిగా అవాస్తవమన్నారు. కేసీఆర్?కు, పార్టీకి నేను ఎల్లప్పుడూ విశ్వసనీయమైన సైనికుడిగానే ఉన్నానన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలోనే కొనసాగుతున్నానని.. నేను కాంగ్రెస్‌తో మంతనాలు జరిపాననడం కేవలం అసత్య ప్రచారమన్నారు. కవితనే రహస్యంగా కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపారా అనేదానిపై ఆమెకే స్పష్టత ఉండాలని వ్యాఖ్యానించారు.

వేముల ప్రశాంత్ రెడ్డి.

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## కేసీఆర్ కోసం మూడేళ్ళలో కోట్లరూపాయల ఖర్చు.. రాజీనామా డిమాండ్.. సీఎం రేవంత్ కొత్త రాజకీయం!

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగి ఏడాది పని చేయకపోతే తొలగిస్తారు. కానీ కేసీఆర్ గత వెయ్యి రోజుల్లో జీతం, భద్రత, వాహనాల కోసం ప్రభుత్వం నుంచి కోట్లు తీసుకున్నారు.

మూడేళ్ళలో కేసీఆర్ తీసుకున్న జీతం, భద్రతకు అయిన ఖర్చుల లెక్క చెప్పిన సీఎం

ఈ మూడేళ్ళలో కేసీఆర్ ఒక కోటి 84 లక్షల, 40 వేలు జీతంగా తీసుకున్నారని, వాహనాలు భద్రతా సిబ్బంది కోసం ప్రభుత్వం ఇప్పటివరకు 22 కోట్ల 24 లక్షల 40 వేల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు. అయినా ఒక్క రోజు కూడా ప్రజల కోసం, రాష్ట్రం కోసం బయటకు రాలేదు. ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారు. వెంటనే రాజీనామా చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి కేసీ ఆర్ ను టార్గెట్ చేశారు.కేసీఆర్ ప్రజా సమస్యల కోసం పని చేయకపోతే ప్రతిపక్ష నేత ఎలా అవుతారని టార్గెట్ చేసిన రేవంత్ రెడ్డి కేసీఆర్ రిజైన్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ గత వెయ్యి రోజుల్లో ఏం చేశారు? సీఎం రేవంత్ విమర్శలు

తాజాగా అంబర్‌పేటలో మూసీ నదిపై రూ.52 కోట్లతో నిర్మించిన కొత్త వంతెనను ప్రారంభించారు. ఆ తర్వాత అక్కడే జరిగిన ప్రజా సభలో బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఒక ఉద్యోగి ఏడాది పని చేయకపోతే తొలగిస్తారు. కానీ కేసీఆర్ గత వెయ్యి రోజుల్లో జీతం, భద్రత, వాహనాల కోసం ప్రభుత్వం నుంచి కోట్లు తీసుకున్నారు.మూడేళ్ళలో కేసీఆర్ తీసుకున్న జీతం, భద్రతకు అయిన ఖర్చుల లెక్క చెప్పిన సీఎంఈ మూడేళ్ళలో కేసీఆర్ ఒక కోటి 84 లక్షల, 40 వేలు జీతంగా తీసుకున్నారని, వాహనాలు భద్రతా సిబ్బంది కోసం ప్రభుత్వం ఇప్పటివరకు 22 కోట్ల 24 లక్షల 40 వేల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు. అయినా ఒక్క రోజు కూడా ప్రజల కోసం, రాష్ట్రం కోసం బయటకు రాలేదు. ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారు. వెంటనే రాజీనామా చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి కేసీ ఆర్ ను టార్గెట్ చేశారు.

## విజయ్ ఫర్ పీఎం.. టీవీకే-కాంగ్రెస్ మధ్య విభేదాలు ముదురుతున్నాయా..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో పోస్టర్లు కనిపిస్తున్నాయి. టీవీకే కార్యకర్తల్లో ఈ ప్రచారం క్రమంగా ఊపందుకుంటోంది. ప్రతిపక్ష కూటమి తరపున కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థిగా ఉండనున్నారు. దీంతో విజయ్ వర్సెస్ రాహుల్ గాంధీ అంశం తమిళనాడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయడంపై తమిళనాడు కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. టీవీకే ప్రభుత్వానికి ప్రస్తుతం కాంగ్రెస్ సహా కొన్ని మిత్రపక్షాల మద్దతు కీలకం. ఈ నేపథ్యంలో విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ముందుకు తీసుకురావాలన్న టీవీకే కార్యకర్తల ప్రచారం రెండు పార్టీల సంబంధాలను మరింత సంక్లిష్టంగా మార్చే అవకాశం ఉంది. టీవీకే-కాంగ్రెస్ మధ్య విభేదాలపై చర్చ జరుగుతున్న సమయంలో తమిళనాడు అసెంబ్లీలో కూడా కీలక మార్పు చోటుచేసుకుంది. కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత తారహై కుత్‌బర్ట్ సీటును టీవీకే సభ్యులకు కేటాయించిన విభాగం నుంచి ప్రతిపక్ష బెంచీల ముందు వరుసకు మార్చారు. ఈ మార్పు వెనుక రాజకీయ కారణాలున్నాయన్న ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే కుత్‌బర్ట్ మాత్రం ఆ వాదనను ఖండించారు. తనకు కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా కొత్త బాధ్యత రావడంతోనే సీటింగ్‌లో మార్పు జరిగిందని స్పష్టం చేశారు. టీవీకే-కాంగ్రెస్ మధ్య తీవ్రమైన విభేదాలు లేవని కుత్‌బర్ట్ స్పష్టం చేశారు. విజయ్, రాహుల్ గాంధీ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. 'విజయ్ ఫర్ పీఎం' అనేది టీవీకే పార్టీ అధికారిక నిర్ణయం కాదని, కార్యకర్తల నుంచి వచ్చిన నినాదమేనని తెలిపారు..

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు.ఎంఐటి,అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు..




# నకిలీ వైద్యుల నిందితులపై కేసు నమోదు..

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నకిలీ వైద్యుల కారణంగా ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి వారిపై మరింత నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ప్రజలు కూడా అనుమానాస్పదంగా వైద్య సేవలు అందించే వ్యక్తుల వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## కవిత ఆరోపణలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

'కాంగ్రెస్ బాకీ కార్డు'తో వినూత్న నిరసన..

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విస్మరించి, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసగించిందని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చెల్లించాల్సిన బాకీలను వివరిస్తూ రూపొందించిన 'కాంగ్రెస్ బాకీ కార్డు'ను స్వామివారి పాదాల చెంత ఉంచారు. అనంతరం ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని దేవుళ్లపై ఒట్టు వేసి, అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి మాట తప్పారని దుయ్యబట్టారు.

## వర్షాభావ పరిస్థితులు పంటలను కాపాడాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన... మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లాలో డ్రై స్పెల్ కారణంగా పంటలు ఎండిపోతున్నాయని, ప్రాజెక్టుల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతి,జిల్లాలోని ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు డ్రై స్పెల్ నీటి ఎద్దడి కారణంగా బోర్లు, అరకొర నీటి ఆధారంగా కష్టపడి నాట్లు వేసుకున్న రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. పంటలు ఎండిపోకుండా కాపాడటానికి తక్షణమే నీటి విడుదల అత్యంత ఆవశ్యకం. ప్రస్తుత నీటి లభ్యత: నిజాంసాగర్ ప్రాజెక్టు: సుమారు 16 - 17 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది.ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు: సుమారు 46 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. తెలంగాణనిజామాబాద్ వర్షాభావ పరిస్థితులు పంటలను కాపాడాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన... మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర... నిజామాబాద్ : వర్షాభావ పరిస్థితులు పంటలను కాపాడాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన... మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు నిజామాబాద్ జిల్లాలో డ్రై స్పెల్ కారణంగా పంటలు ఎండిపోతున్నాయని, ప్రాజెక్టుల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వర్షాభావ పరిస్థితులు పంటలను కాపాడాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన... మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతి,జిల్లాలోని ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు (డ్రై స్పెల్ నీటి ఎద్దడి కారణంగా బోర్లు, అరకొర నీటి ఆధారంగా కష్టపడి నాట్లు వేసుకున్న రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. పంటలు ఎండిపోకుండా కాపాడటానికి తక్షణమే నీటి విడుదల అత్యంత ఆవశ్యకం. ప్రస్తుత నీటి లభ్యత: నిజాంసాగర్ ప్రాజెక్టు: సుమారు 16 - 17 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఎన్ఆర్ఎస్పీ (రా=నూ్రా) ప్రాజెక్టు: సుమారు 46 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. : జుక్కల్‌లో వారం రోజుల పాటు బీఆర్ఎస్ నిరసనలు! చర్యలు: అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్: పైన తెలిపిన ప్రాజెక్టులలో తగినంత నీరు ఉన్నందున, అలీసాగర్ లిఫ్ట్ ద్వారా గాని నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా గాని నిజామాబాద్ మాసాని ఆయకట్టు పరిధిలోని రైతులకు తక్షణమే నీటిని విడుదల చేయాలి.నీటిపారుదల శాఖాధికారులకు ఆదేశాలు ఇవ్వాలి కాలువల ద్వారా నీటిని త్వరగా పంట పొలాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించాలి. దిదబ్ /ఇరిగేషన్ సమావేశం: పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే జిల్లా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ ఎడ్వజరి సమావేశాన్ని (ఇరిగేషన్ అడ్వైసరీ కమిటీ మీటింగ్ ) ఏర్పాటు చేసి నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలి.ప్రభుత్వం కూడా మీకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోమని చెప్పింది. పంటలు ఎండిపోకముందే స్పందించి, ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీరు అందేలా తగిన చర్యలు తీసుకుని జిల్లా రైతాంగాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.



## 310 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత.. రూ.9 లక్షల విలువైన నిల్వలు స్వాధీనం

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

పేద ప్రజలకు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కామారెడ్డి: పిడిఎస్ రైస్ సీజ్ అక్రమ వ్యాపారాలకు జాతీయ రహదారులు, రైల్వే మార్గాలు అడ్డాలుగా మారుతున్నాయి. తనిఖీలు తక్కువగా ఉంటాయన్న భావనతో అక్రమార్కులు పీడీఎస్ బియ్యం వంటి సరుకులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా కామారెడ్డి జిల్లాలో పేదలకు పంపిణీ చేయాల్సిన పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

పిడిఎస్ రైస్ సీజ్ జాతీయ రహదారిపై తనిఖీలు..

భిక్కనూరు మండల శివారులోని 44వ జాతీయ రహదారిపై సివిల్ సప్లై, పోలీసు అధికారులు సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఓ లారీని ఆపి తనిఖీ చేయగా.. అందులో అక్రమంగా తరలిస్తున్న 310 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం గుర్తించారు.

పోలీసుల దర్యాప్తు..

పేద ప్రజలకు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

పిడిఎస్ రైస్ సీజ్ మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 100 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

లారీతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు భిక్కనూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమ రవాణా వెనుక పెద్ద నెట్‌వర్క్ ఏమైనా ఉందా? ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సెప్టెంబర్ । బుధవారం । 2 । 2026



# సర్ ప్రక్రియలో ఓటరు వివరాల మార్పులపై సమగ్ర విచారణకు డిమాండ్

**2002, 2026 ఓటరు జాబితాల్లో భిన్నంగా వివరాలు**

**తండ్రి పేర్ల మార్పుపైనా కుటుంబం అనుమానాలు**

**మార్పులు ఎప్పుడు.. ఎవరి అభ్యర్థనతో జరిగాయో తేల్చాలని డిమాండ్**

**దరఖాస్తులు, ఆధార పత్రాలు పరిశీలించాలని విజ్ఞప్తి**

**నిబంధనలకు విరుద్ధంగా మార్పులు జరిగితే చర్యలు తీసుకోవాలి**



**మన దునియా,అప్పారెడ్డిగూడ:ఆగస్టు 01**

సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో తమ కుటుంబానికి సంబంధించిన ఇంటి పేరు, తండ్రి పేర్లు అనధికారికంగా మారినట్లు ఆరోపిస్తూ అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఓ కుటుంబం నందిగామ మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం, 2002 నాటి ఓటరు జాబితాలో "గొల్ల జంగయ్య -- తండ్రి లక్ష్మయ్య, గొల్ల రాములు -- తండ్రి లక్ష్మయ్య" అనే వివరాలు నమోదై ఉన్నాయని తెలిపారు. అయితే 2026 నాటి ఓటరు జాబితాలో అదే వ్యక్తుల పేర్లు "పాలకొండ జంగయ్య -- తండ్రి నారాయణ, పాలకొండ రాములు -- తండ్రి నారాయణ" గా నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, సంబంధిత భూములు, రెవెన్యూ రికార్డులు, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు తదితర అధికారిక పత్రాల్లో పేర్లు, తండ్రి పేర్లలో మార్పులు ఎలా చోటుచేసుకున్నాయనే అంశంపై తమకు అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ మార్పులు ఎప్పుడు, ఎవరి అభ్యర్థన మేరకు జరిగాయి? వాటికి సంబంధించిన దరఖాస్తులు, ఆధార పత్రాలు ఏమిటి? సంబంధిత అధికారులు ఏ విధంగా మార్పులను నమోదు చేశారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని తహసీల్దార్‌ను కోరారు. ముఖ్యంగా 2002, 2026 నాటి ఓటరు జాబితాలను పరిశీలించి, మధ్యలో జరిగిన మార్పులకు సంబంధించిన రికార్డులను వెలికితీయాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు లేదా వివరాల సవరణకు సమర్పించిన దరఖాస్తులు, ఆధార పత్రాలు, సంబంధిత అధికారిక రికార్డులను కూడా పరిశీలించాలని కోరారు.తప్పుడు సమాచారం అందించడం లేదా నిబంధనలకు విరుద్ధంగా రికార్డుల్లో మార్పులు చేసినట్లు విచారణలో తేలితే, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంతో తమ కుటుంబం కొంతకాలంగా న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటోందని, కుటుంబ సభ్యుల్లో ఒకరు దీర్ఘకాలంగా కోర్టు వ్యవహారాలతో ఇబ్బందులు పడి అనంతరం గుండెపోటుతో మృతి చెందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఓటరు జాబితా, రెవెన్యూ రికార్డులు, ఇతర అధికారిక పత్రాల్లోని వివరాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

# 1000కు పైగా పెరిగిన మృతులు.. ఇంకా వేల మంది ఆచూకీ గల్లంతు..



**మన దునియా,నేపాల్:సెప్టెంబర్ 01**

నేపాల్ లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా ఇప్పటి వరకూ 1000 మందికి పైగా మృతి చెందినట్లు సమాచారం. సెప్టెంబర్ 1 నాటికి 1,003 కు పైగా మృత దేహాలు లభ్యం అయినట్లు అధికారులు వెల్లడించారు.దాదాపు 4 వేల మందికి పైగా గల్లంతైనట్లు తెలిపారు. వరదల ధాటికి ఎనిమిది జిల్లాల్లోనే అధిక సంఖ్యలో తవ్వే కొద్దీ మృతదేహాలు లభ్యం అవుతున్నట్లు స్పష్టం చేశారు. ఇక ఇప్పటివరకూ 12 వేల మందికిపైగా ప్రజల్ని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్ మెంట్ అథారిటీ ఓ ప్రకటనలో వెల్లడించింది.నేపాల్-టిబెట్ సరిహద్దులో భోటేకోశీ నది ఉప్పొంగి వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 26 న సంభవించిన ఈ వరదల కారణంగా నార్త్ అండ్ సెంట్రల్ నేపాల్ లోని పట్టణాలు, గ్రామాలు పూర్తిగా కొట్టుకుపోయాయి. అలాగే రోడ్లు మొత్తం ధ్వంసం అయ్యాయి. ఇళ్లు, వాహనాలు, బ్రిడ్జ్ లు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇక చిత్వానా జిల్లాలో 321 మృత దేహాలను వెలికి తీశారు. నవాల్ పరాసీ జిల్లాలో 216 మృత దేహాలు, నవాల్ పరాసీ వెస్ట్ జిల్లాలో 170 మృత దేహాలు, నువాకోట్ లో 95, ఘోర్కాలో 65, ధాడింగ్ లో 57, రసువా 41, తనాహున్ లో 38 మృత దేహాలను వెలికి తీసినట్లు నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్ మెంట్ అథారిటీ ప్రకటించింది. ఇక దాదాపు 4 వేల మందికి పైగా గల్లంతైనట్లు తెలిపింది. వారిలో 583 మంది విదేశీయులు ఉన్నట్లు స్పష్టం చేసింది.ఇక ఇప్పటివరకూ 11,814 మందిని రక్షించారు. వారిలో భారత్ లోని తమిళనాడుకు చెందిన 39 మంది యాత్రికులు కూడా ఉన్నారు. వాళ్లు తిరుప్పూర్ నుంచి మానససరోవర్ యాత్రకు వచ్చారు. ఇక నేపాల్ వరదల్లో చిక్కుకున్న వారిలో 158 మంది భారతీయులను నేపాల్ నుంచి స్వదేశానికి తీసుకొచ్చామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మరోవైపు కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో 80 మంది ఇషా ఫౌండేషన్ సభ్యులు వరదల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. అయితే అందులో హైదరాబాద్ కు చెందిన తన భార్య శ్రీదేవి వేజెళ్ల కూడా ఉందని తెలిసి అమెరికా పౌరుడు, భారతీయ సంతతికి చెందిన దీపక్ దండు తాజాగా కన్నీటిపర్యంతం అయ్యాడు. వరదల అనంతరం ఆమెతో సంబంధాలు తెగిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆయన.. భార్య ఆచూకీ కోసం భారత్ కు బయలుదేరారు.ఇక నేపాల్ లోని రుసువా జిల్లాలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా మరణించిన విదేశీ పౌరుల మృతదేహాలను గుర్తించి.. వారి బంధువులకు అప్పగించే ప్రక్రియకు సంబంధించిన వివరాలను నేపాల్ అధికారులు విడుదల చేశారని ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాతే మృతదేహాలను అప్పగిస్తారని పేర్కొంది. పోలీస్ వెబ్ సైట్ లో ఉంచిన మృతుల ఫొటోలు, వివరాల ఆధారంగా బంధువులు ఎవరైనా గుర్తిస్తే.. తదుపరి ప్రక్రియల కోసం స్థానిక అధికారులతో సమన్వయం చేసేందుకు ఖాట్మండులోని రాయబార కార్యాలయ అధికారులు సహాయం అందిస్తారని స్పష్టం చేసింది.

# పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బర్త్ డే వేడుకలు

**సంగెం మన దునియా సెప్టెంబర్ 01**

ఈరోజు సంగెం మండల కేంద్రంలో మన పరకాల అభివృద్ధి ప్రదాత పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి జన్మదిన పురస్కరించుకొని అంగరంగ వైభవంగా బర్తే ఏర్పాట్లను చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ ఇండ్ల రవికుమార్ గారు బర్తే కార్యక్రమాన్ని అద్భుతంగా ఏర్పాటు చేశారు.మన ఎమ్మెల్యే సార్ గారి బర్తే కేక్ కట్ చేస్తూ...కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి అరటి పళ్ళు కేకు మరియు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందకట్ల నరహరి, జిల్లా నాయకులు కొట్టం సంపత్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు చోలేటి మాధవరెడ్డి, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు, మండలంలోని అన్ని గ్రామాల గౌరవ సర్పంచులు, ఉప సర్పంచ్లు వాటి సభ్యులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామ అధ్యక్షులు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేల్పుల కుమారస్వామి,మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మరియు మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బర్తడే వేడుకల్ని ఘనవిజయంగా పూర్తి చేశారు.



# ఇందిరమ్మ ఇళ్లు, జలసిరి పనులపై సిద్దిపేట కలెక్టర్ సమీక్ష!

**మన దునియా,సిద్దిపేట:సెప్టెంబర్ 01**




సిద్దిపేట: మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వనమహోత్సవం, జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు, పలు అంశాలపైన సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె.హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం భాగంగా ప్లాంటేషన్ 83 శాతం పూర్తయిందని జిల్లా టార్గెట్ 17లక్షల 60 వేలకు గాను 14 లక్షల 63 వేలు ప్లాంటేషన్ చేశారని 100 శాతం ప్లాంటేషన్ పూర్తి చెయ్యాలని, పెట్టిన ప్రతి మొక్కకి జియో టాగింగ్ ప్రక్రియ కూడా పూర్తి చెయ్యాలని ఎంపిడిఓ లను ఆదేశించారు.జలసిరి లో భాగంగా వర్షానికి పడిన ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టడం కోసం ప్రభుత్వం ఈ జలసిరి కార్యక్రమం చేపట్టిందని ఆయా మండలాల్లోని ఆశించిన స్థాయిలో పనుల్లో పురోగతి లేనందున అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, అలసత్వం ప్రదర్శిస్తున్న ప్రతి ఒక్కరిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఫాంపౌండ్ కోసం రైతులను గుర్తించి.వెంటనే పనులు మొదలు పెట్టాలని, బోర్ వెల్ రీచార్జ్ స్టక్చర్ కోసం గ్రామంలో ఎన్ని ఇలాంటి బోర్లు ఉన్నాయి లెక్కించి ఆయా రైతులతో మాట్లాడి బోర్ వెల్ రీచార్జ్ స్టక్చర్ వలన బోర్లలో నీటి శాతం పెరుగుతుందని తెలపాలి. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్టక్చర్, ఇంకుడుగుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, ముందుగా మండలంలోని ప్రభుత్వ భవనాలు అయిన గ్రామపంచాయతీ భవనాలు, స్కూల్స్, తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ భవనాలలు, ఎంపిక చేసుకుని ఎస్టిమేట్ వేసి రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్టక్చర్ తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలని ఏపిఓ లను ఆదేశించారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కొనసాగింపుపై హైకోర్టు కీలక ఆదేశాలు..!!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 01**




కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ రెండు పథకాలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం ఎత్తివేసింది.ఈ పథకాల అమలుపై హైకోర్టు సింగిల్ ధర్మాసనం విధించిన స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర సర్కార్.. డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయగా.. ఈరోజు విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాగా, ధర్మాసనం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును నిలిపివేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం రద్దు చేసింది. దీంతో ఈ పథకాల కొనసాగింపునకు మార్గం సుగమమైంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఎనిమిది జీవోలను సవాలు చేస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో, విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి పథకాల అమలుపై మధ్యంతర స్టే విధించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది.ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఈ పథకాలు 2014 నుంచి నిరంతరాయంగా అమలవుతున్నాయని, పిటిషనర్ లబ్ధిదారుడు కానందున ఆయనకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై దాఖలైన ఇలాంటి వ్యాజ్యాలను డివిజన్ బెంచ్ మాత్రమే విచారించాలని వాదించారు. షాదీ ముబారక్ వంటి పథకాలకు సుప్రీంకోర్టు కూడా గతంలో అనుమతినిచ్చిందని వివరించారు. దీంతో, అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తివేస్తూ తీర్పునిచ్చింది. హైకోర్టు తాజా నిర్ణయంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా కొనసాగించేందుకు మార్గం సుగమం అయింది.

# హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు హైకోర్టులో ఊరట

**మన దునియా,హైదరాబాద్: సెప్టెంబర్ 01**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు తెలంగాణా హైకోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్స్ట్రక్షన్స్ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు లోతుకుంట భూముల జోలికి వెళ్లొద్దని కూడా హైకోర్టు ఈ సందర్భంగా ఆదేశిస్తూ, తదుపరి విచారణను నవంబర్ 3వ తేదీకీ వాయిదా వేసింది.శాంతా శ్రీరామ్ కన్స్టక్సన్స్ కేసులో హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి రంగనాథ్ ను తప్పించాలని హైకోర్టు సింగిల్ జడ్జి ఇటీవల తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. రంగనాథ్ స్థానంలో మరో సమర్థుడైన అధికారిని నియమించాలని కూడా కోర్టు సూచించింది. ఈ నేపథ్యంలో రంగనాథ్ మంగళవారం సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్ ను ఆశ్రయించారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మన దునియా, సెప్టెంబర్ 01,మంచిర్యాల జిల్లా**



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని 19 వ వార్డులో నివసించే సుంకరి శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు ప్రమాదంలో మరణించడం జరిగింద ని.. వారిది పేద కుటుంబం ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదురుకుంటున్న విషయాన్ని మందమర్రి పట్టణ 19 వ వార్డు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కి తెలుపగా మంత్రి స్పందించి ఆ కుటుంబానికి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో అందజేశారు.అదే విధంగా స్థానిక పట్టణ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఎల్లప్పుడూ మంత్రిగారు కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వఙ ప్రధాన కార్యదర్శి, సొతుకు సుదర్శన్ రావు ,మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ , మంచిర్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఎండి హాఫీజ్ , మంచిర్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఎండి హాఫీజ్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఆకారం రమేష్ ,పట్టణ మాజీ అధ్యక్షులు మంకు రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బుర్ర ఆంజనేయులు,పట్టణ కార్యదర్శి కత్తి రమేష్ , నాయకులు కడగొని కనకయ్య,ఇసాక్, నారా లింగయ్య, ఏటూరు సత్యనారాయణ, బొంగోని కేశవ్ , రమాకాంత్ , అంకం రాజు కుమార్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి, పట్టణ మీడియా ఽ కమ్యూనికేషన్ ఇంచార్జి చిప్పకుర్తి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులు భారీ వర్షాలు - ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక..!!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 01**



తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం నెలకొంది. ఎన్ నినో ప్రభావంతో వర్ష పాతం తక్కువగా నమోదైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో లోటు వర్షపాతం కనిపిస్తోంది. ఈ నెలలోనూ ఆశించిన స్థాయి లో వర్షాలు లేవని తాజా అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదే సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తణం, అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు పలు జిల్లాల కు తాజా హెచ్చరికలు జారీ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో వర్షాల పై ఐఎండీ తాజా అలర్ట్స్ ఇచ్చింది. వాయువ్య బంగాళాఖాతం ప్రాంతాలపై ఏర్పడిన అల్పపీడన ప్రాంతం, దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి, ఎత్తు పెరిగే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉంది. ఇది రాబోయే 48 గంటల్లో ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా ప్రాంతంలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని పేర్కొంది. అదే విధంగా వర్షాల సమయంలో బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముందని తెలిపింది. ఈ ప్రాంతాలకు బిగ్ అలర్ట్ ఇక, తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు వాతావరణం మారనుందని, పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పులు, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తరించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## కాంగ్రెస్ యువజన నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**మన దునియా, సెప్టెంబర్ 01,మంచిర్యాల జిల్లా**



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు మందమర్రి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పై బిజెపి పార్టీ వ్యవహరించిన తీరును నిరసిస్తూ క్షమాపణ చేప్పాలని విద్యార్థుల పై పైలెట్ బుల్లెట్ ఉపయోగించిన ఘటనకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా నైతిక వ్యవహారాలపై నిరసిస్తూ అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని యువజన కాంగ్రెస్ డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమంలో చెన్నూర్ జనరల్ సెక్రెటరీ నీరటి వెంకటేష్, మందమరి మండల వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి, చెన్నూర్ మాజీ జనరల్ సెక్రెటరీ వడ్లూరి సునీల్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారాపు కిరణ్, ముదారపు శేఖర్, ఎండి జావిద్ ఖాన్,దణుక్ రాజేష్,చిప్పకుర్తి శశిధర్, పానుగంటి లక్ష్మణ్, విగ్నేష్, సమ్మి,బీమ్, యాకోబు, బన్నీ, ప్రణయ్,శ్రీకాంత్, యాకోబ్, తాజ్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో ఓటరు వివరాల మార్పులపై సమగ్ర విచారణకు డిమాండ్

**2002, 2026 ఓటరు జాబితాల్లో భిన్నంగా వివరాలు**
**తండ్రి పేర్ల మార్పుపైనా కుటుంబం అనుమానాలు**
**మార్పులు ఎప్పుడు.. ఎవరి అభ్యర్థనతో జరిగాయో తేల్చాలని డిమాండ్**
**దరఖాస్తులు, ఆధార పత్రాలు పరిశీలించాలని విజ్ఞప్తి**
**నిబంధనలకు విరుద్ధంగా మార్పులు జరిగితే చర్యలు తీసుకోవాలి**

**మన దునియా,అప్పారెడ్డిగూడ: సెప్టెంబర్ 01**

సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో తమ కుటుంబానికి సంబంధించిన ఇంటి పేరు, తండ్రి పేర్లు అనధికారికంగా మారినట్లు ఆరోపిస్తూ అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఓ కుటుంబం నందిగామ మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం, 2002 నాటి ఓటరు జాబితాలో “గొల్ల జంగయ్య -- తండ్రి లక్ష్మయ్య, గొల్ల రాములు -- తండ్రి లక్ష్మయ్య” అనే వివరాలు నమోదై ఉన్నాయని తెలిపారు. అయితే 2026 నాటి ఓటరు జాబితాలో అదే వ్యక్తుల పేర్లు “పాలకొండ జంగయ్య -- తండ్రి నారాయణ, పాలకొండ రాములు -- తండ్రి నారాయణ” గా నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, సంబంధిత భూములు, రెవెన్యూ రికార్డులు, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు తదితర అధికారిక పత్రాల్లో పేర్లు, తండ్రి పేర్లలో మార్పులు ఎలా చోటుచేసుకున్నాయనే అంశంపై తమకు అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ మార్పులు ఎప్పుడు, ఎవరి అభ్యర్థన మేరకు జరిగాయి? వాటికి సంబంధించిన దరఖాస్తులు, ఆధార పత్రాలు ఏమిటి? సంబంధిత అధికారులు ఏ విధంగా మార్పులను నమోదు చేశారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని తహసీల్దార్‌ను కోరారు.ముఖ్యంగా 2002, 2026 నాటి ఓటరు జాబితాలను పరిశీలించి, మధ్యలో జరిగిన



మార్పులకు సంబంధించిన రికార్డులను వెలికితీయాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు లేదా వివరాల సవరణకు సమర్పించిన దరఖాస్తులు, ఆధార పత్రాలు, సంబంధిత అధికారిక రికార్డులను కూడా పరిశీలించాలని కోరారు.తప్పుడు సమాచారం అందించడం లేదా నిబంధనలకు విరుద్ధంగా రికార్డుల్లో మార్పులు చేసినట్లు విచారణలో తేలితే, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంతో తమ కుటుంబం కొంతకాలంగా న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటోందని, కుటుంబ సభ్యుల్లో ఒకరు దీర్ఘకాలంగా కోర్టు వ్యవహారాలతో ఇబ్బందులు పడి అనంతరం గుండెపోటుతో మృతి చెందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఓటరు జాబితా, రెవెన్యూ రికార్డులు, ఇతర అధికారిక పత్రాల్లోని వివరాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

# రక్షణ నాణ్యత తో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలి

**మన దునియా, సెప్టెంబర్ 01,మంచిర్యాల జిల్లా**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఏరియా జనరల్ మేనేజర్ శఎన్. రాధాకృష్ణ ఆగస్టు--2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, గడిచిన ఆగస్టు మాసంలో మందమర్రి ఏరియా 105% బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 102% ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపు లక్ష్యాన్ని పూర్తి చేసిందని వివరించారు.కేకే ఓసిపి ముంపు ప్రాంతమైన దుబ్బగూడం వాసులకు సింగరేణి ఆర్ అండ్ ఆర్ కాలనీలో రెండు గుంటల స్థలమును సింగరేణి యాజమాన్యం ఇవ్వడం జరిగింది. ఆ యొక్క ఆర్ అండ్ ఆర్ కాలనీలో మొదటి నూతన గృహప్రవేశం ఈ మధ్యనే జరిగినది అలాగే అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా పరిశీలించినము. అలాగే కొద్ది రోజుల్లో అక్కడ కొత్త కాలనీ ఏర్పడబోతుంది.అండర్ గ్రౌండ్ (అంతర్గత) గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి కొంత విఘాతం కలుగకుండ, ఈ సమస్యను అధిగమించడానికి యూనియన్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న రామకృష్ణాపురం ఓసిపి అటవీ శాఖ పరిమిషన్ల ఫైనల్ క్లియరెన్స్ లో ఉన్నవి. ఉద్యోగులు అధికారుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో 100% ఉత్పత్తి సాధించేలా, అలాగే ప్రతి ఒక్కరూ రక్షణ (సేఫ్టీ) నాణ్యత (క్వాలిటీ) తో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు పర్సనల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని, సింగరేణి ఉద్యోగులకు సీ.ఎం.పి.ఎఫ్ (సిఎంపీఎఫ్) మరియు పెన్షన్ సేవలను ఎలాంటి




జాప్యం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అంతేకాకుండా ప్రయాస్’ విధానం: కొత్తగా పెన్షన్ క్లెయిమ్‌లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు ‘ప్రయాస్’ అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చారు. జీరో పెండింగ్ (జీరో పెండింగ్): కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్‌లన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ‘జీరో పెండింగ్’ లక్ష్యాన్ని చేరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. గనులలో క్యాంటీన్ వంటి పలు అంశాలపై ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం (పర్సనల్) శ్రీ సిహెచ్. అశోక్, డీజీఎం (ఐ ఈ డి) కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్!

**మన దునియా,రాజన్న జిల్లా:సెప్టెంబర్ 01**

రైతులు కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసు కొని అధిక ఆదాయం పొందాలని,ఎల్‌నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులను అధిగమించేందుకు రైతులు ప్రత్యామ్నా య పంటల సాగుపై దృష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు నిరంతర ఆదాయం లభిస్తుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కూరగాయలు సాగు చేస్తున్న రైతుల పంటలను కలెక్టర్ పరిశీలించారు. కంకణాల రమేష్, కంకణాల రాజు, దాదాపు నాలుగు ఎకరాల్లో బీరకాయ, టమాట, మిర్చి, సొరకాయ, బంతి పూలు సాగు చేస్తుండగా.. సాగు విధానం, దిగుబడి, విక్రయాలు, ఆదాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరిసాగుకు బదులు గా కూరగాయలు, ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వా రా నీటి సమస్యతో పాటు వాతావరణ ప్రతికూల పరిస్థితు లను అధిగమించ వచ్చని కలెక్టర్ తెలిపారు. వివిధ రకాల పంటలు సాగు చేయడం ద్వారా రైతులకు క్రమం తప్పకుండా ఆదా యం వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.బీరకాయ పంట 45 రోజుల తర్వాత చేతికి రావడం ప్రారంభమై.. మరో 45 రోజుల నుంచి రెండు నెలల వరకు దిగుబడి వస్తుందని రైతు తెలిపారు. అన్ని ఖర్చులు పోను ఎకరానికి రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధి కారి లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
సెప్టెంబర్ । బుధవారం । 2 । 2026



# రైతులకు 'యాప్'సోపాలు.. క్షణాల్లో ఖాళీ అవుతున్న యూరియా

ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:

యూరియా కొరతతో ఉమ్మడి జిల్లా అన్నదాతలు తీవ్ర ఆగచాట్లు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు వర్షాలు సకాలంలో కురవక పంటలపై ఆందోళన చెందుతున్న అన్నదాతలకు.. మరోవైపు అవసరమైన సమయంలో యూరియా దొరకకపోవడం మరింత సమస్యగా మారింది.యూరియా స్టాక్‌ను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతున్నామని అధికారులు చెబుతున్నా.. యాప్‌లో స్టాక్ కనిపించిన కొద్ది క్షణాల్లోనే బుకింగ్ పూర్తవుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో గంటల తరబడి సొసైటీలు, ఎరువుల దుకాణాల వద్ద వేచి చూసినా ప్రయోజనం లేకుండా పోతోందని వాపోతున్నారు.ప్రభుత్వం యూరియా, ఇతర ఎరువుల కొనుగోలు కోసం యాప్?ను తీసుకొచ్చింది. ఆ యాప్‌లో బుక్ చేసుకుంటేనే ఎరువులు కొనుగోలు చేయొచ్చు. డీఏపీ, ఎంవోపీ, ఎన్?పీకే వంటి ఎరువుల బుకింగ్‌కు ప్రస్తుతం ఇబ్బందులు లేవు. అయితే యూరియా బుక్? చేద్దామంటే స్టాక్? ఉండటం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్?లైన్?లో స్టాక్? అప్?డేట్? చేసిన.. క్షణాల్లోనే మాయం అవుతోందని పేర్కొంటున్నారు. దీంతో స్మార్ట్?ఫోన్? వాడటం రానివారు, చదువు కోని వారికి యూరియా దొరకడం లేదని చెబుతున్నారు. ఎరువుల యాప్‌లతో ఇబ్బందులు పడుతున్నామని పలు చోట్ల రైతులు ఆందోళన చేపడుతున్నారు. యాప్‌లను తక్షణమే తొలగించి.. గతంలో మాదిరిగా రైతులకు నేరుగా ఎరువులు అందించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.మహిళలు లైన్లో గంటల తరబడి ఉన్న కనీసం యూరియా దొరకని పరిస్థితి. గిరిజన తండావాసులు తీవ్ర ఇబ్బందులు. ఎదుర్కొంటున్నారు. ధర్పల్లి.రెండు నిమిషాల్లో ఖాళీ. రైతులుఇందల్వాయి సహకార సంఘంలో సోమవారం యూరియా వచ్చింది. దీంతో సొసైటీ సిబ్బంది 900 బస్తాల స్టాక్? ఉన్నట్లు ఆన్?లైన్?లో ఎంటర్? చేశారు. కేవలం రెండు నిమిషాల్లోనే మొత్తం బుకింగ్ పూర్తయిందని రైతులు ఆగ్రహించి ఆందోళనకు దిగారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో లేకపోతే సాగు ఎలా కొనసాగించాలని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి కొనసాగితే పంటలు వేయడం మానుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో యూరియా దొరకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది.పొట్ట దశలో యూరియా కీలకం ప్రస్తుతం జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి పంట కీలకమైన పొట్ట దశకు చేరుకుంది. ఈ దశలో వరితో పాటు ఇతర పంటలకు కూడా యూరియా అత్యవసరం ఉంటుందని రైతులు చెప్తున్నారు. సకాలంలో ఎరువులు వేయకపోతే పంట ఎదుగుదలపై ప్రభావం పడటంతో పాటు దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేక పంటల పరిస్థితిపై ఆందోళన చెందుతున్న రైతులకు యూరియా కొరత మరో సమస్యగా మారింది. అవసరమైన సమయంలో ఎరువు అందకపోతే పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లుతుందని వారు అంటున్నారు.



యూరియా కష్టాలు.'బడా రైతులకే' ప్రాధాన్యమా? యూరియా కష్టాలపై దుబ్బాక గ్రామ రైతు శేఖర్ రెడ్డి. రైతన్నల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని. భర్తల దుబాయ్ పోయిన వారి పరిస్థితి వర్ణనాతితం మారింది. రైతులపై ఇంత కక్ష ఎందుకు? వృద్ధులు చదువు రాని వారికి ఎలా బుక్ చేసుకుంటారని ఆయన ప్రశ్నించారు. కనీసం కేంద్రాలను కూడా ఏర్పాటు చేయలే? రైతులు ఆదుకోవాలివెంటనే స్పందించి యూరియా పై సకాలంలో అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్కు కోరారు. యూరియా పంపిణీపై కొందరు రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సహకార సంఘాల కార్యదర్శులు, సిబ్బంది, ఫర్టిలైజర్ డీలర్లు.. స్టాక్ వచ్చిన విషయం సొసైటీ ఛైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, నాయకులు, ఊళ్లో పేరు మోసిన పెద్ద రైతులకు ముందుగానే సమాచారం చేరవేస్తురని ఆరోపిస్తున్నారు. యాప్‌లో స్టాక్ కనిపించిన వెంటనే తెలిసిన వ్యక్తుల పట్టాదారు పాస్‌బుక్ వివరాలతో యూరియా బుక్ చేయిస్తున్నారని, సాధారణ రైతులకు అవకాశం దక్కడం లేదని వాపోతున్నారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానం.. క్షేత్రస్థాయిలో రైతులకు మాత్రం ఇబ్బందిగా మారింది. స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్నెట్, యాప్‌లపై అవగాహన ఉన్నవారికే వేగంగా బుకింగ్ చేసే అవకాశం లభిస్తోందని అంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ రైతులు మాత్రం స్టాక్ వివరాలు తెలుసుకునేలోపే బుకింగ్ పూర్తవుతోంది.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా..చల్లా ధర్మారెడ్డి..









సంగెం మన దునియా సెప్టెంబర్ 01

వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల,కాట్రపల్లి గ్రామాలలో ఇటీవలే మృతి చెందిన పరిధుల వెంకటమ్మ,ఎండి గౌస్ పాషా,వేలూరి నరహరి, జల్లిక కట్టయ్య, బొల్ల రమేష్, చొల్లేటి మాధవరెడ్డి,పరకాల కొమురమ్మ కుటుంబాలను పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమావేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళల అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిరీష హత్యపై పారదర్శక విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్ష విధించాలి

- ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ డిమాండ్
- షాద్‌నగర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

మన దునియా,షాద్‌నగర్:సెప్టెంబర్ 01




హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 21 ఏళ్ల ఆదివాసీ యువతి వి.కె. శిరీష దారుణ అత్యాచారం, హత్యకు గురైన ఘటనపై ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉన్నత చదువులు చదువుకుంటూ కుటుంబానికి ఆసరాగా నిలవాలనే ఆశయంతో నగరానికి వచ్చిన గిరిజన యువతికి ఇలాంటి దారుణం జరగడం అత్యంత బాధాకరమని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ అన్నారు.ఈ కేసులో పోలీసులు ఒకరిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించినప్పటికీ, దర్యాప్తు పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై కూడా సమగ్ర విచారణ జరపాలని, ఈ ఘటనలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలో అన్ని అంశాలను పరిశీలించాలని కోరారు.శిరీష హత్య కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా తక్షణమే విచారించి నిందితులకు కఠిన శిక్ష విధించాలని, ఉద్యోగినికి రక్షణ కల్పించడంలో విఫలమైన ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. అలాగే నగరాలకు ఉపాధి, విద్య కోసం వచ్చే శ్రామిక మహిళలు, నర్సులు, విద్యార్థినుల భద్రతకు కార్యాలయాలు, విద్యాసంస్థలు, హాస్టళ్లలో ప్రత్యేక రక్షణ చర్యలు, సమర్థవంతమైన భద్రతా వ్యవస్థలు అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, చరణ్, వంశీ, రామ్‌చరణ్, విష్ణువర్ధన్, నబీతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు..

## రాజుపేట లో మెగా రక్తదాన శిబిరం నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

మన దునియా, వాజేడు ,ఆగస్టు 31



ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట రైతు వేదికలో సోమవారం నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు శిబిరంలో ఏటూరునాగారం ప్రభుత్వ బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొని రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించారు రక్తదాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు రక్తదానం చేసిన దాతలకు మంగపేట మండలం శ్రేయ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు ఈ శిబిరం ఏర్పాటుకు తుమ్మల బెనర్జీ కొమరం డాక్టర్ సుమతి మోహన్ బొప్పన జ్యోతి ఎల్లబోయిన రాకేష్ తదితరులు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా నేస్తం సేవా ట్రస్ట్ ప్రతినిధి అమిత్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చు అని ప్రతి ఒక్కరూ రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ హాజరై రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నేస్తం సేవా ట్రస్ట్ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రేయ ద ఉద్యోగుల సంక్షేమ సంఘం సంక్షేమం సంఘం అధ్యక్షులు గొప్ప సమ్మ రావ్ ప్రధాన కార్యదర్శి సెంచయ్య ఏటూర్ నాగారం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది నిర్మల మురళి వైష్ణవ్ అటెండర్ సంపత్ జై భీమ్ రామ్మోహన్ మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు జానపట్ల జయరాజ్ గడ్డం ప్రశాంత్ ఉగ్గ మల్ల గణేష్ బోద ప్రవీణ్ స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు

## టైగర్ జోన్ ఎత్తివేతకు మద్దతు పెరుగుతోంది

### భూమాచారి రిలే నిరాహార దీక్షకు వుత్తూరి శ్రీనివాస్ సంఘీభావం

ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;సెప్టెంబర్ 1:

కవ్వాల్ టైగర్ జోన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజికవేత్త భూమాచారి చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు పెరుగుతోంది. మంగళవారంతో ఆయన దీక్ష పదో రోజుకు చేరుకుంది.దీక్షా శిబిరాన్ని స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త వుత్తూరి శ్రీనివాస్ సందర్శించి భూమాచారికి సంఘీభావం తెలిపారు. కవ్వాల్ టైగర్ జోన్ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అభివృద్ధికి ఎదురవుతున్న ఆటంకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ప్రజల జీవనోపాధి, అభివృద్ధి, హక్కులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని శ్రీనివాస్ పేర్కొన్నారు. టైగర్ జోన్ ఎత్తివేత కోసం భూమాచారి చేస్తున్న పోరాటానికి ప్రజలు, ప్రజా సంఘాలు, స్థానిక నాయకులు మరింతగా మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న ఈ ఉద్యమానికి రోజురోజుకూ సంఘీభావం పెరుగుతుండటంతో దీక్షా శిబిరం వద్ద స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఈనెల 7న కొత్తగూడెంలో కేంద్ర సాంకేతిక బృందం పర్యటన!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 01**



భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దా ల కల సహకారం దిశగా మరో కీలక అరుగు పడింది జిల్లాలో విమానాశ్ర యం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా, సెప్టెంబర్ 7న కేంద్ర సాంకేతిక బృందం తెలంగాణ లో పర్యటించనుంది, నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ ప్రాం తాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రన్ వే నిర్మాణానికి అనుకూ లత భౌగోళిక పరిస్థి తులు వాతావరణం, భూసేకరణ తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనుంది, మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడితో సమావే శమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడిం చారు.గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమా నాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో.. కొంతమేర ఆలస్యం అయిందని మంత్రి తెలిపారు.కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన తర్వాత కొత్తగూడెం విమానా శ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.తెలంగాణలోని మామునూరు వరంగల్ ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ రేపు కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రామ్మో హన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకున్నారు.

# సెప్టెంబర్ 5న సీజేపీ తలపెట్టిన నిరసన రద్దు

- నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు కొట్టేసిన సుప్రీం కోర్టు

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 01**



ఢిల్లీలో సెప్టెంబర్ 5న పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ మంగళవారం ప్రకటించింది, జూలై 20న జంతర్ మంతర్ ఆందోళన కు సంబంధించి దాఖ లైన ఎఫ్ఐఆర్లను ఉపసంహరిం చుకోవడంతో పాటు నిరసన కారులకు, ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటామని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కు హామీ ఇవ్వడంతో ఈ నిరసన కార్యక్రమాన్ని మిరమించుకున్నట్లు సీజేపీ సుప్రీంకోర్టుకు తెలిపింది, నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ నేతృ త్వంలో చేపట్టిన నిరసనల్లో పాల్గొని, కేసులు ఎదుర్కొంటు న్న విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారిపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్లను సుప్రీంకోర్టు కొట్టివే సింది. నేర చరిత్ర ఉన్నవారిని మినహా యించి, జులై 20 నుంచి 25 మధ్య ఆందోళనకారులపై నమోదైన అన్ని కేసులను అత్యున్నత న్యాయస్థానం రద్దుచేసింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతా లలో విద్యార్థులపై దాఖలైన అన్ని కేసులు కొట్టివేయా లని సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశించింది.ఈ నేపథ్యంలో సెప్టెం బరు 5న తలపెట్టిన మార్చ్ను రద్దుచేసి నట్టు కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. దీన్ని సుప్రీంకోర్టు స్వాగతించింది.

# హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు హైకోర్టులో ఊరట

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 01**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు తెలంగాణా హైకోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్స్ట్రక్షన్స్ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు లోతుకుంట భూముల జోలికి వెళ్లొద్దని కూడా హైకోర్టు ఈ సందర్భంగా ఆదేశిస్తూ, తదుపరి విచారణను నవంబర్ 3వ తేదీకీ వాయిదా వేసింది. శాంతా శ్రీరామ్ కన్స్ట్రక్సన్స్ కేసులో హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి రంగనాథ్ ను తప్పించాలని హైకోర్టు సింగిల్ జడ్జి ఇటీవల తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. రంగనాథ్ స్థానంలో మరో సమర్థుడైన అధికారిని నియమించాలని కూడా కోర్టు సూచించింది. ఈ నేపథ్యంలో రంగనాథ్ మంగళవారం సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్ ను ఆశ్రయించారు.




# కవ్వాల్ అడవుల్లో టేకు స్మగ్లర్ల బరితెగింపు!

**రంపాలతో నాలుగు టేకు చెట్లు నరికివేత.. దుంగలు ఇతర ప్రాంతాలకు తరలింపు**

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర అటవీ విజిలెన్స్ బృందం.. కలప విలువ రూ.లక్ష వరకు**



**ఖానాపూర్ ఆర్సీ మన దునియా; సెప్టెంబర్ 01:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ అడవుల్లో కలప స్మగ్లర్లు రెచ్చిపోయారు. అడవుల్లోని విలువైన టేకు చెట్లను రంపాలతో నరికి దుంగలుగా తయారు చేసి ఇతర ప్రాంతాలకు తరలించిన ఘటన వెలుగులోకి వచ్చింది. కవ్వాల్ ఫారెస్ట్ సెక్షన్ పరిధిలోని బంగారుతాండ ఫారెస్ట్ బీట్ అడవుల్లో నాలుగు దృఢమైన టేకు చెట్లను నరికివేసి దుంగలను తరలించినట్లు అటవీశాఖ విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఈ కలప విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై ఓ అపరిచిత వ్యక్తి రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ డీఎఫ్ఓ శివయ్య ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మురళీమనోహర్ నేతృత్వంలోని విజిలెన్స్ బృందం మంగళవారం మధ్యాహ్నం కవ్వాల్ అడవులకు చేరుకుని విచారణ చేపట్టింది.

**నాలుగు టేకు చెట్లు నరికివేత**

విజిలెన్స్ అధికారులు అడవుల్లోకి వెళ్లి ఘటనకు సంబంధించిన ప్రాంతాన్ని పరిశీలించారు. నాలుగు టేకు చెట్లను రంపంతో కోసి, అనంతరం దుంగలుగా తయారు చేసి ఇతర ప్రాంతాలకు తరలించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. స్మగ్లర్లు కలపను అడవుల నుంచి తరలించి సొమ్ము చేసుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. విచారణ అనంతరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మురళీమనోహర్ మాట్లాడుతూ.. ఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపినట్లు తెలిపారు. నాలుగు టేకు చెట్లను నరికివేసి దుంగలుగా మార్చి తరలించినట్లు గుర్తించామని, దీనిపై సమగ్ర విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని వెల్లడించారు.

బాధ్యులపై చర్యలు ఇందనపల్లి ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాబా ఖాదర్ వలీ మాట్లాడుతూ.. నరికివేసిన టేకు చెట్ల కలప విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపారు. ఘటనపై స్థానిక ఎఫ్డీఓ రామ్మోహన్ను సంప్రదించగా, బాధ్యులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో విలువైన అటవీ సంపదను అక్రమంగా తరలిస్తున్న ఘటన వెలుగుచూడటంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. విజిలెన్స్ విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# ఈనెల 15 నుంచి తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**మన దునియా,తిరుపతి:సెప్టెంబర్ 01**



కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి ఏడాది పొడవునా నిర్వహించే ఉత్సవా లలో బ్రహ్మోత్సవాలు అత్యంత ప్రధానమై నవి, అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవా లు భక్తులను అలరించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. బ్రహ్మోత్సవాల సేవలతో పాటు, వాహనా సేవలు పూర్తి షెడ్యూల్ ను టీటీడీ విడుదల చేసింది, సెప్టెంబర్ నెలలో పలు ముఖ్యమైన ఆధ్యాత్మిక కార్యక్ర మాలు సెప్టెంబర్ 4న శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థా నం, 5న శిక్యోత్సవం నిర్వహించనున్నారు. 13న బలరామ జయంతి, వరాహ జయంతి వేడుకలు జరగనున్నాయి. అనంతరం సెప్టెంబర్ 14న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ కార్య క్రమం నిర్వహించను న్నారు.సెప్టెంబర్ 15 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ధ్వజారోహణంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 19న అత్యంత విశేషమైన గరుడ సేవ నిర్వహిం చనున్నారు. ఈ సేవను తిలకించేం దుకు పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చే అవకాశం ఉంది. సెప్టెంబర్ 20న శ్రీవారి స్వర్ణరథం, 22న రథోత్సవం నిర్వహించనున్నారు. 23న శ్రీవారి చక్ర స్నానం, ధ్వజావరో హణం కార్యక్రమాలు జరగనున్నాయి. దీంతో బ్రహ్మోత్సవాల ప్రధాన ఘట్టాలు ముగియనున్నాయి. సెప్టెంబర్ 24న శ్రీవారి బాగ్ సవారి, అనంత పద్మనాభ వ్రతం, చక్ర స్నానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ నెలలో వరుసగా జరిగే ఈ విశేష పర్వదినాలు, బ్రహ్మోత్సవాలతో తిరుమలలో ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది.

# తుమ్మిడి హట్టి ప్రాజెక్టుపై నేడు ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 01**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకం గా నిర్మించ తలపెట్టి న తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై నెలకున్న అడ్డంకుల ను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు రంగంలోకి దిగింది, ఢిల్లీ సెంట్రల్ వాటర్ కమిషన్ అధ్యక్షతన ఈరోజు ఉన్నంతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. నిర్మాణానికి సంబం ధించి తెలంగాణ, మహారాష్ట్ర మధ్య నెలకొన్న అంశాలపై నేడు ఢిల్లీలో కీలక సమావేశం జరగనుంది. కేంద్ర జల సంఘం చైర్మన్ అధ్యక్షతన మంగళ వారం ఉదయం 11 గంటలకు సేవా భవన్లో ఈ సమావే శం నిర్వహించను న్నారు. తెలంగాణ, మహారాష్ట్ర జల వనరుల శాఖలకు చెందిన ఉన్నతాధికా రులు ఈ భేటీకి హాజరుకానున్నారు.ప్రాణహిత నదిపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకే తిక, అంతర్రాష్ట్ర అం శాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించ నున్నారు. ముఖ్యం గా బ్యారేజ్ ఎత్తు, నీటి వినియోగం, ముంపు తదితర అం శాలపై ఇరు రాష్ట్రాల అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు.తుమ్మిడిహట్టి బ్యారేజ్ ను 148 మీటర్ల ఎత్తుతో నిర్మించేందుకు మహారాష్ట్ర గతంలో అంగీకరించింది. అయితే ఈ ఎత్తుతో అవసరమైన నీటిని గ్రావిటీ ద్వారా తరలించడం సాధ్యం కాదని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోం ది. 148 మీటర్ల వద్ద నీటిని తరలించేం దుకు భారీ పంపుల ను వినియోగించాల్సి వస్తుందని, దీంతో విద్యుత్ వ్యయం గణనీయంగా పెరుగు తుందని తెలంగాణ సర్కార్ చెబుతోంది. అందువల్ల బ్యారేజ్ ఎత్తును 152 మీటర్ల కు పెంచేందుకు మహారాష్ట్రను ఒప్పిం చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రయత్ని స్తోంది. 152 మీటర్ల ఎత్తుతో నీటిని తక్కువ విద్యుత్ వ్యయంతో తరలిం చడంతో పాటు దీర్ఘ కాలంలో రాష్ట్రానికి ప్రాజెక్టు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం తన వాదనను వినిపిస్తోంది.మరోవైపు సీడబ్ల్యూపీఆర్ఎస్ అధ్యయ నాల ప్రకారం జల మట్టాన్ని పెంచడం వల్ల అదనంగా ఏర్పడే ముంపు పరిమితంగానే ఉంటుందని తెలంగాణ అధికా రులు చెబుతున్నా రు. ఈ అంశాన్ని కూడా సమావేశంలో మహారాష్ట్ర అధికారుల ముందు ప్రస్తావించే అవకాశం ఉంది. వెనుకబడిన, కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించడంలో తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కీలకంగా ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ప్రాజెక్టును త్వరగా కార్యరూపంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం, మహారాష్ట్రతో చర్చలను ముందుకు తీసుకెళ్తోంది.తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై తెలం గాణ, మహారాష్ట్ర మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి గతంలో ప్రధానమంత్రిని కోరారు. అలాగే మే 26న మహారాష్ట్ర ముఖ్యమంత్రికి సీఎం రేవంత్రెడ్డి లేఖ రాశారు. రెండు రాష్ట్రాల మధ్య సమావేశం నిర్వహించి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో నేటి ఢిల్లీ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.



# కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వానికి అద్దం: జగదీశ్ రెడ్డి

**మన దునియా,సూర్యాపేట:సెప్టెంబర్ 01**

సూర్యాపేట: రాష్ట్రంలో నీటి సమస్యలు తీవ్రంగా మారుతున్నా ప్రభుత్వ పెద్దలు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అవినీతి సొమ్మును లెక్కించే పనిలో ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

**కేసీఆర్‌ను తలచుకోవడంలో రేవంత్‌దే ఫస్ట్:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతున్నాయని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అంటే అనుక్షణం భయంతోనే రేవంత్ రెడ్డి రోత మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను ఎక్కువగా గుర్తు చేసుకునే వారిలో రేవంత్ రెడ్డిదే ప్రథమ స్థానమని ఎద్దేవా చేశారు. సచివాలయానికి ఎన్నిసార్లు వచ్చారో లెక్క తీయడానికి సిద్ధమా? రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి సచివాలయానికి ఎన్నిసార్లు వచ్చారో లెక్కలు తీయడానికి సిద్ధమా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. వెలుగొండపై ఎందుకు మాట్లాడటం లేదు వెలుగొండ ప్రాజెక్టుపై మాట్లాడే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకు లేదని ప్రశ్నించారు. కళ్లముందే నీరు కనిపిస్తున్నా ఆ నీటిని ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తుంటే అడ్డుకోలేని పరిస్థితికి ప్రభుత్వ అసమర్థత, అవినీతే కారణమని ఆరోపించారు.

**పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్:**

తనకు రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించిన మహబూబ్‌నగర్ జిల్లాకు రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. పాలమూరు



ప్రాంతంలో మళ్లీ వలసలు పెరగడానికి ప్రభుత్వ విధానాలే కారణమవుతున్నాయని ఆరోపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అన్యాయం జరుగుతున్నా జిల్లా మంత్రులు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని అనేక పట్టణాలు, పల్లెల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 24 గంటల విద్యుత్, తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టామని, ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. "కేసీఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ము నీకుందా?" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు.

**రేపటి నుంచి పోరుబాట - మిర్యాలగూడలో కేటీఆర్ రైతు సభ:**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై రేపటి నుంచి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరుబాట ప్రారంభమవుతుందని జగదీశ్ రెడ్డి ప్రకటించారు. రైతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై కేటీఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో భారీ రైతు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా సభను నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు.

# వరంగల్ కమిషనరేట్‌లో 22 మంది సీఐల బదిలీ

**కీలక పోలీస్‌స్టేషన్లకు కొత్త అధికారుల నియామకం**

**మన దునియా,వరంగల్:సెప్టెంబర్ 01**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 22 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీలు పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కమిషనరేట్ పరిధిలోని పలు కీలక పోలీస్‌స్టేషన్లు, సర్కిళ్లు, ప్రత్యేక విభాగాల్లో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. పరిపాలనా కారణాలతో తక్షణ ప్రభావంతో బదిలీలు చేపట్టినట్లు అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొనగా.. కొత్తగా పోస్టింగ్ పొందిన అధికారులు వెంటనే బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు.తాజా బదిలీల్లో స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి, నర్మెట్ట, పాలకుర్తి, పరకాల, ధర్మసాగర్, ఆత్మకూరు, పర్వతగిరి, ఎల్కతుర్తి, వర్ధన్నపేటతో పాటు హనుమకొండ మహిళా పోలీస్‌స్టేషన్లు, సీసీఎస్, సీసీబీ, టాస్క్‌ఫోర్స్, సీటీసీ, సీసీఆర్‌బీ తదితర విభాగాల్లో అధికారుల మార్పులు జరిగాయి.

**కీలక స్టేషన్లకు కొత్త అధికారులు**

వెయిటింగ్ ఫర్ పోస్టింగ్‌లో ఉన్న ఎస్. శ్రీనివాస్‌ను స్టేషన్ ఘన్‌పూర్ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న జి. వేణును రఘునాథపల్లి సీఐగా బదిలీ చేశారు. పి. దేవేందర్‌కు నర్మెట్ట సర్కిల్ బాధ్యతలు అప్పగించారు. కమిషనరేట్‌కు వచ్చిన భరత్ సుమన్‌ను పాలకుర్తి సీఐగా నియమించారు.ఎ. ప్రవీణ్ కుమార్‌ను పరకాల ఎస్‌హెచ్‌ఓగా, అనుముల శ్రీనివాస్‌ను ధర్మసాగర్ ఎస్‌హెచ్‌ఓగా, జి. బాబులాల్‌ను ఆత్మకూరు ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. ఆర్. సంతోష్‌కు పర్వతగిరి సర్కిల్ బాధ్యతలు అప్పగించగా, కె. శ్రీనును ఎల్కతుర్తికి బదిలీ చేశారు. హనుమకొండ మహిళా పోలీస్‌స్టేషన్--Iకి పి. రమేష్‌ను ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. ఇప్పటివరకు అక్కడ పనిచేసిన కె. సూర్యప్రసాద్‌ను సీటీసీ వరంగల్‌కు బదిలీ చేశారు. మహిళా పోలీస్‌స్టేషన్--IIకి టి. రవికుమార్‌ను ఇన్‌చార్జిగా నియమించగా, అక్కడ పనిచేసిన ఎ. సువర్ణను సీసీఎస్‌కు పంపించారు.ఎ. శ్రీనివాస్‌కు సీసీఎస్‌బీ బాధ్యతలు అప్పగించారు. బి. రాజగోపాల్‌ను టాస్క్‌ఫోర్స్‌కు, టి. కిరణ్‌ను పీసీఆర్‌కు బదిలీ చేశారు. కె. సాయిరమణను సీసీఎస్‌బీలోని డ్రగ్ కంట్రోల్ బృందానికి అటాచ్ చేశారు. పి. మాంగీలాల్‌ను మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌కు అటాచ్ చేశారు.వి. జానకిరామ్ రెడ్డిను సీసీఎస్‌బీకి, వి. క్రాంతి కుమార్‌ను టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. వై. సంజీవరావును వర్ధన్నపేట సీఐగా నియమించగా, అక్కడ పనిచేసిన కె. శ్రీనివాసరావును సీసీఆర్‌బీకి బదిలీ చేశారు.




**ఎమ్మెల్యేల సిఫారసులపై చర్చ..?**

తాజా బదిలీలకు ముందే పలువురు ఇన్‌స్పెక్టర్లు తమకు అనుకూలమైన పోలీస్‌స్టేషన్లలో పోస్టింగ్ కోసం ప్రజాప్రతినిధులను ఆశ్రయించినట్లు పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొందరు ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన అధికారుల పోస్టింగ్‌ల కోసం సిఫారసు లేఖలు ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది.

**ఎవరి పైరవీ ఫలించింది..?**

ముఖ్యంగా పరకాల, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, రఘునాథపల్లి, ఆత్మకూరు, ధర్మసాగర్, ఎల్కతుర్తి, వర్ధన్నపేట వంటి కీలక ప్రాంతాల్లో పోస్టింగ్‌లు పొందిన అధికారుల విషయంలో ప్రజాప్రతినిధుల సిఫారసులు పనిచేశాయా..? అనే చర్చ మొదలైంది. అయితే ఇందులో వాస్తవమెంత అన్నది అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

**వెంటనే విధుల్లో చేరాలని ఆదేశం**

బదిలీ అయిన ఇన్‌స్పెక్టర్లను సంబంధిత ఏసీపీలు వెంటనే రిలీవ్ చేసి, కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. రిలీవ్, జాయినింగ్ వివరాలను కమిషనర్ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు.తాజా బదిలీలతో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్‌స్టేషన్లలో నాయకత్వ మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న అధికారులు శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో ఎలాంటి మార్పులు తీసుకొస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఎమ్మెల్యే, మంత్రిపై దూషణకు పాల్పడ్డారంటూ ఫిర్యాదు.. బీజేపీ కార్యకర్తపై కేసు

ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, నిరసనకు సంబంధించిన వీడియోను చిత్రీకరించినట్లు కూడా పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. రాజకీయ నిరసన సందర్భంగా రోడ్డుపై వాహనాలను అడ్డుకోవడంతో పాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, మంత్రిని అసభ్య పదజాలంతో దూషించి, రెచ్చగొట్టేలా వ్యవహరించారనే ఆరోపణలపై బీజేపీ కార్యకర్త బాలాజీ నాయక్‌తో పాటు మరికొందరిపై నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

బాలాజీ నాయక్ కేసు ట్రాఫిక్‌కు అంతరాయం..

పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 31న ఉదయం 11 గంటల సమయంలో నిజామాబాద్‌లోని గాంధీనగర్ మెయిన్ రోడ్డుపై బాలాజీ నాయక్, ఇతరులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై వెళ్తున్న వాహనాలను అడ్డుకోవడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే సమయంలో బాలాజీ నాయక్ ఎమ్మెల్యే, మంత్రిని ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, నిరసనకు సంబంధించిన వీడియోను చిత్రీకరించినట్లు కూడా పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.




## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పై అక్రమ కేసులు

**వరంగల్ నగరంలో కాంగ్రెస్ శ్రేణుల భారీ ధర్నా!**

**మన దునియా,వరంగల్ జిల్లా:సెప్టెంబర్ 01**



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, ఎంపీ రాహుల్ గాంధీపై అక్రమంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ అనంతరం జరిగిన శుద్ధి యజ్ఞంపై దళితుల హక్కుల కోసం స్పందించిన రాహుల్ గాంధీపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేశారు. ఈ కేసును కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహ మ్మద్ అయూబ్ నేతృత్వంలో నగరం లోని వెంకట్రామ జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం పోరాడుతున్న రాహు ల్ గాంధీ గొంతు నొక్కేందుకు కుట్ర చేస్తోందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్ మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్ నల్గొండ రమేష్ చిలువేరు శ్రీనివాస్,14 వ డివిజన్ అధ్యక్షుడు ఇంతియాజ్, వినోద్, సీనియర్ నాయకు లు, కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువు పెంపు

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 01**



తెలంగాణ రాష్ట్రం లోని సర్కారు ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల గడువును సెప్టెంబర్ 7వ తేదీ వరకు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. అడ్మిషన్లకు కోసం ఎలాంటి ప్రవేశ పరీక్షలు నిర్వహించరాదని కేవలం టెన్త్ జీపీఏ మార్కుల ఆధారం గానే అడ్మిషన్లు కేటాయించాలని సూచించారు.

## తొగుట: స్కూళ్ల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి : ఎంపీ రఘునందన్‌రావు

**ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి**

**మన దునియా,తొగుట:సెప్టెంబర్ 01**




తొగుట : ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. బిఅక్బర్ పేట్–భూంపల్లి మండలం రామేశ్వరపల్లిలో హైస్కూల్‌కు కాంపౌండ్, భూంపల్లిలో రెండు మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ, మహిళా భవనం ప్రారంభోత్సవం, పాఠశాల క్రీడోత్సవాలను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో మంచి టీచర్లు ఉన్నారని, వసతులు కల్పిస్తే ప్రైవేటుకు దీటుగా రిజల్ట్ వస్తాయన్నారు. స్కూళ్ల అభివృద్ధికి సర్పంచులు, దాతలు ముందుకు రావాలన్నారు. కాగా ఒకే కారులో ఎంపీ, ఎమ్మెల్యే రావడంతో జనం కొంత ఆశ్చర్యానికి గురయ్యారు.

## సదాశివ నగర్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన. వీరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన భూంపల్లి మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సీఐ వీరయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన భూంపల్లి గ్రామస్తులు. నిజామాబాద్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ లో సిఐ గా ఉత్తమ సేవలందించి బదిలీపై సదాశివ నగర్ సిఐ గా బాధ్యతలు చేపట్టి నా సీఐ వీరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన గద్దల రవి. కాజపురం సాయిలు. తాడ్వాయి భాస్కర్. కొండి నవీన్ తదితరులు పాల్గొన్నారు



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

## మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 100 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 100 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత ప్రభుత్వం పేదలకు అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్ ) బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం, విక్రయించడం చట్టవిరుద్ధమని టౌన్--I ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.: పిడిఎస్ మహారాష్ట్ర మహారాష్ట్ర కు అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎస్ బియ్యాన్ని నిజామాబాద్ టౌన్--I పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్? నగరంలోని మిర్చి కాంపౌండ్‌లో ఉన్న న్యూ పాపులర్ ట్రాన్స్‌పోర్ట్ వద్ద సుమారు 400 బ్యాగుల్లో ఉన్న 100 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పిడిఎస్ రైస్ సీజ్ 400 బ్యాగుల స్వాధీనం..

విశ్వసనీయ సమాచారం మేరకు టౌన్--I పోలీసు సిబ్బంది న్యూ పాపులర్ ట్రాన్స్‌పోర్ట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పిడిఎస్ కు చెందిన బియ్యం అక్రమంగా మహారాష్ట్రకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో సుమారు 400 బ్యాగుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

పిడిఎస్ రైస్ సీజ్ పోలీసుల దర్యాప్తు..

ఈ వ్యవహారానికి సంబంధించి ట్రాన్స్‌పోర్ట్ యజమాని జానీ పాషాతో పాటు అబ్దుల్ లతీఫ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. బియ్యం ఎక్కడి నుంచి తీసుకువచ్చారు? ఎక్కడికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు? ఈ అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ప్రియా అధికారి రెస్సీ ఆరు రోజుల్లో 100 రెస్క్యూ మిషన్లు.. విపత్తు బాధితులకు ప్రాణదాత కెప్టెన్ ప్రియా అధికారిప్రభుత్వం పేదలకు అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం, విక్రయించడం చట్టవిరుద్ధమని టౌన్--× ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టుబడిన బియ్యాన్ని సంబంధిత అధికారుల సమక్షంలో తదుపరి చర్యల కోసం అప్పగించే ప్రక్రియను పోలీసులు చేపట్టారు.

## 22.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత..బొలెరో సీజ్.. నలుగురిపై కేసు

**రైతుఫామ్ శివారు**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు పిడిఎస్ రైస్ సీజ్ నలుగురిపై కేసు నమోదు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తుండగా నందిపేట్ పోలీసులు పట్టుకున్నారు. రైతుఫామ్ శివారులో మంగళవారం తెల్లవారుజామున నిర్వహించిన తనిఖీల్లో 48 సంచుల్లో ఉన్న 22.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నందిపేట్ ఎస్ఐ కె. వినయ్ తెలిపారు. బియ్యం విలువ రూ.1,12,548గా అధికారులు అంచనా వేశారు. బొలెరో వాహనాన్ని సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ కె.వినయ్ సిబ్బందితో కలిసి రైతుఫామ్ శివారులో వాహనాల తనిఖీలు చేపట్టారు.

## సీపీఎస్? అంతమయ్యేవరకు పోరాటం చేస్తాం : టీజీఈజేఏసీ

**ఉమ్మడి,నిజామాబాద్ మన దునియా ప్రతినిధి,**

నిజామాబాద్ టీజీజేఏసీ నిజామాబాద్ సీపీఎస్? అంతమయ్యేవరకు పోరాటం చేస్తాం : టీజీఈజేఏసీ సీపీఎస్? అంతమయ్యేవరకు పోరాటం చేస్తామని టీజీఈజేఏసీ జిల్లా ఛైర్మన్?, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్? కుమార్? పేర్కొన్నారు. టీజీజేఏసీ నిజామాబాద్ సీపీఎస్? అంతమయ్యేవరకు సీపీస్ అబోలిషన్ పోరాటం చేస్తామని టీజీఈజేఏసీ జిల్లా ఛైర్మన్?, టీఎన్జీవోస్? టి ఎన్ జి ఓ ఓఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్? కుమార్? పేర్కొన్నారు. సెప్టెంబర్?1న పెన్షన్? విద్రోహ దినాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్?లో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

తెలంగాణ జేఏసీ, నిజామాబాద్ । పెండింగ్? సమస్యలపై..

సుమన్? కుమార్? మాట్లాడుతూ.. 2004 తర్వాత ఉద్యోగులందరికీ గుదిబండల మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అంతమై పాత పెన్షన్ విధానం అమలయ్యేంతవరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదన్నారు. పెండింగ్ సమస్యలపై టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10వ తేదీన ఎల్?బీ స్టేడియంలో ఏర్పాటుచేసిన మహాధర్నా కార్యక్రమానికి ఉద్యమస్ఫూర్తితో తరలిరావాలన్నారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కావాలని నినాదాలు చేశారు. ఈ సమావేశానికి టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, శ్రీకాంత్, ప్రవీణ్, జమీలుల్లా, ధర్మేందర్, పండరీనాథ్, హన్మాండ్లు, కృష్ణారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, బీరేందర్ సింగ్, దండు స్వామి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, టీఎన్జీవో ఉపాధ్యక్షుడు సంజీవయ్య, అతిక్ అహ్మద్, శివకుమార్, మాణిక్యం, పద్మ, సునీత, విజయలక్ష్మి, గీతారెడ్డి, మంగారెడ్డి, విజయలక్ష్మి, శ్రీవేణి, నిరంజన్ గౌడ్, విశాల్, గంగరాజు, ప్రకాష్, సునీల్, స్వామి, రవి,ఎడ్విన్ వినయ్ రాజ్? తదితరులు హాజరయ్యారు.

# ఆదివాసీ బిడ్డ శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- **చౌటిగూడెంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క**
- **ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు**
- **తుక్కుగూడలో దారుణ హత్యాచారానికి గురైన నర్సు ఉకే శిరీష కుటుంబాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పరామర్శించారు.**

**మన దునియా,చౌటిగూడెం:సెప్టెంబర్ 01**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెంలోని శిరీష స్వగ్రామానికి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు నునావత్ రాధాబాయితో కలిసి వెళ్లిన మంత్రి సీతక్క..శిరీష్ తల్లిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. శిరీష చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శిరీష హత్యాచార ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి సీతక్క అన్నారు. ఘటన తెలిసిన వెంటనే పోలీసు అధికారులతో, డీజీపీతో మాట్లాడి దర్యాప్తు పురోగతిని పర్యవేక్షించామని తెలిపారు. నిందితుడిని వెంటనే గుర్తించి అరెస్టు చేయడంలో పోలీసులు వేగంగా స్పందించారని పేర్కొన్నారు.నిందితుడికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. పోయిన ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేమని, కానీ శిరీష కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే స్వయంగా శిరీష కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చానని మంత్రి తెలిపారు. “అక్కా.. మీరు స్వయంగా వెళ్లి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పండి. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వండి” అని ముఖ్యమంత్రి తనకు సూచించారని పేర్కొన్నారు. అత్యంత నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన శిరీష తన కాళ్లపై తాను నిలబడాలనే ఆశయంతో చదువుకుని నర్సుగా ఉద్యోగం చేస్తోందని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే ఆశతో హైదరాబాద్‌కు వచ్చి ఉద్యోగం చేస్తున్న యువతి ఇలాంటి దారుణ ఘటనకు బలికావడం అత్యంత బాధాకరమని అన్నారు. “బంగారు భవిష్యత్తు ఉన్న ఒక ఆదివాసీ బిడ్డ.. ఎన్నో అవాంతరాలను అధిగమించి జీవితంలో ఎదగాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న సమయంలో ఒక దుర్మార్గుడి చేతిలో ప్రాణాలు కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నాం. శిరీష కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవరూ పూడ్చలేరు. కానీ ఆ కుటుంబం ఒంటరిగా లేదనే భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది” అని మంత్రి అన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చెక్కును అందజేస్తామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి రూ.1 లక్ష, ఐటీడీఏ నుంచి రూ.30 వేల సహాయంతో పాటు, తాను, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వ్యక్తిగతంగా రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు కోరిన ఇందిరమ్మ ఇల్లు, జీవనోపాధి కోసం సాగు భూమి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద బాధిత కుటుంబానికి అందాల్సిన పరిహారాన్ని కూడా నిబంధనల ప్రకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణాలకు ఉపాధి కోసం వచ్చే ఆదివాసీ, గ్రామీణ ప్రాంతాల యువతులు, ముఖ్యంగా ఉద్యోగినుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని మంత్రి సీతక్క అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన రక్షణ చర్యలను బలోపేతం చేస్తామని చెప్పారు. పట్టణాల్లో పనిచేస్తున్న ఆదివాసీ యువతులు అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. “శిరీషను తిరిగి తీసుకురాలేం. కానీ ఆమెకు జరిగిన అన్యాయానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. నిందితుడికి కఠిన శిక్ష పడేలా అన్ని చర్యలు తీసుకుంటాం” అని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు నునావత్ రాధాబాయి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పేదల సామాజిక గౌరవానికి ప్రతీక నూతన రేషన్ కార్డు

**పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**మన దునియా,ములుగు జిల్లా:సెప్టెంబర్ 01**

పేదల సామాజిక గౌరవానికి నూతన రేషన్ కార్డు ప్రతీకగా నిలుస్తుందని, సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ములుగు, మల్లంపల్లి మండలాల లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ములుగు మండలానికి 1,809, మల్లంపల్లి మండలానికి 621 చొప్పున మొత్తం 2,430 నూతన రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, రేషన్ కార్డులు లేని కారణంగా అర్హులైన పేదలు సన్నబియ్యం పథకానికి దూరం కావద్దనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతన కార్డులను మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ సంవత్సరంలో 12,802 నూతన రేషన్ కార్డుల ద్వారా 36,405 మంది కుటుంబ సభ్యులకు సన్నబియ్యం పథకం ప్రయోజనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15 లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు వివరించారు.మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేయడం పేద కుటుంబాలకు భారంగా మారిందని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడంతో ఆ కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని అన్నారు.గతంలో పెద్ద పరిమాణంలో ఉండే రేషన్ కార్డులను తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం జేబులో సులభంగా తీసుకెళ్లగలిగేలా స్మార్ట్ కార్డులను రూపొందించి అందిస్తున్నామని తెలిపారు. రేషన్ సరుకులు పొందడానికే కాకుండా వివిధ ధ్రువపత్రాల జారీ, ఆరోగ్యశ్రీ తదితర అవసరాలకు కూడా రేషన్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన పేదలకు ప్రాధాన్యమిస్తూ నూతన కార్డులను అందిస్తున్నామని, ఇంకా కార్డులు అందని అర్హులకు రానున్న రోజుల్లో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.మారుమూల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పించన్ల దరఖాస్తుల గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 4 లక్షల మంది పించన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తిస్తామని తెలిపారు.అర్హులైన వారు తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు లేదా మీ సేవా కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అర్హులకు దరఖాస్తు ప్రక్రియలో సహకరించాలని కోరారు. ములుగు నియోజకవర్గానికి ఇప్పటివరకు 5 వేలకు పైగా ఇండ్లను లబ్ధిదారులకు అందించామని, ఇంకా అనేక పేద కుటుంబాలకు ఇండ్ల అవసరం ఉందని తెలిపారు. సర్వేలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలు ములుగులో అధికంగా ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. రెండో విడతలో అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గుడిసెల్లో నివసించే అర్హులైన కుటుంబాల వివరాలతో జాబితాలను ఖరారు చేసి పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు సిమెంట్ ధరల నియంత్రణపై ప్రభుత్వం పలు సిమెంట్ కంపెనీలతో చర్చలు జరుపుతోందని తెలిపారు.సన్నబియ్యం పంపిణీ, అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల ద్వారా పేదలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, డీసీఎస్ఓ ఫైజల్ హుస్సేని, డీఎం కృష్ణవేణి, తహసీల్దార్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com